మహిళ లకు ఉచిత బస్సు పథకం ప్రారంభం

సత్తుపల్లి: మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తున్న ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి కల్లూరు ఏసీపీ రామానుజం, పెనుబల్లి: మహిళలతో ఆర్టీసీ అధికారులు

సత్తుపల్లి, డిసెంబర్ 9: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి, కల్లూరు ఏసీపీ రామానుజం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలందరూ ఉపయోగించుకోవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సీఐ మోహన్‌బాబు, కమిషనర్ సుజాత, వైస్ చైర్మన్ తోట సుజలారాణి, గాదె చెన్నారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, మొరిశెట్టి సాంబశివరావు, గోలి శ్రీనివాసరెడ్డి, మహిళలు, ఆర్టీసీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్:మహిళలకు స్వీట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు

ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

పెనుబల్లి, డిసెంబర్ 9: మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం పెనుబల్లి బస్టాండ్‌లో మహిళలతో కలిసి వారు మాట్లాడుతూ మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, మహిళలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైరాలో..

వైరాటౌన్, డిసెంబర్ 9: మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ అమలు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మహిళలకు స్వీట్లు పంపిణీ చేసి మహిళలను ఉచిత బస్సు సర్వీస్ ఎక్కించారు. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసే దిశగా మొదటి రెండు పథకాలను సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పెనుబల్లి, డిసెంబర్ 9: తుపాన్ ప్రభావంతో వరి, పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయని, రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు కోరారు. శనివారం ఆయన పెనుబల్లిలో మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి చేతికి వచ్చిన పంట నోటిదాకా వెళ్లేముందు తుపాన్ రావడం బాధాకర విషయమన్నారు. జిల్లా అధికారులు స్పందించి పంటనష్టాన్ని అంచనా వేసి రైతును అన్ని విధాల న్యాయం చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. వరి కోసిన రైతుల ధాన్యం కళ్లాల్లో తడిచిపోవడం, కోయని పైరు నేలమట్టమై నీళ్లలో తేలియాడుతున్నాయన్నారు. పత్తి కాయలు బూజు రావడం, మిర్చితోటలు ఒరిగిపోయి నేలమట్టం అవ్వడం ఇలా అన్ని పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి రైతన్నలకు ధైర్యం ఇవ్వాలని సూచించారు.

రైతులను ఆదుకోవాలి

వేంసూరు, డిసెంబర్ 9: తుపాన్ కారణంగా పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని వేల ఎకరాల్లో వరి, వందల ఎకరాల్లో మొక్కజొన్న, పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం స్పందించి తగిన నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.

దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన ఏవో

కొణిజర్ల, డిసెంబర్ 9: మండలంలోని సాలెబంజర గ్రామంలో తుపాన్ వల్ల నష్టపోయిన పంటలను వైరా వ్యవసాయ మార్కట్ కమిటీ మాజీ చైర్మన్ బానోత్ నర్సింహారావు, మండల వ్యవసాయాధికారి బాలాజీ శనివారం పరిశీలించారు. నష్టపోయిన రైతులకు నూతన ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈవో ఆఫ్రిన్, రైతులు తుప్పతి వెంకన్న, సంగిశెట్టి నాగేశ్వరరావు, బానోత్ శంకర్, బొమ్మల రాంబాబు, మిడిదొడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొణిజర్ల: పంటలను పరిశీలిస్తున్న ఏవో, వైరా ఏఎంసీ మాజీచైర్మన్

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

సత్తుపల్లి, డిసెంబర్ 9: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సత్తుపల్లిలోని మట్టా రాగమయి క్యాంపు కార్యాలయంలో నాయకులు సోనియాగాంధీ జన్మదిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో కొత్తూరు ప్రభాకర్‌రావు, ఉడతనేని అప్పారావు, రామిశెట్టి సుబ్బారావు, మొరిశెట్టి సాంబశివరావు, గాదె చెన్నారావు, చల్లారి వెంకటేశ్వరరావు, గ్రాండ్ మౌలాలి, మల్లి రెడ్డి మురళిరెడ్డి, తోట సుజలారాణి పాల్గొన్నారు.

సత్తుపల్లి: కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

పెనుబల్లిలో..

పెనుబల్లి, డిసెంబర్ 9: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెనుబల్లిలో నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాటిపూడి గ్రామంలో..

వైరారూరల్, డిసెంబర్ 9: మండలంలోని తాటిపూడి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జవ్వాజి నాగరాజు, మంచాల జయరాజు, జవ్వాజి కృష్ణయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంపసాల శ్రీనివాసరావు, నల్లమోతు రామయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, జవ్వాజి వెంకటేశ్వర్లు, పాపగంటి వెంకటేశ్వర్లు, సైదులు, పిడియాల వినోద్, తిరపయ్య, ఇస్మాయిల్, సమూల్లా, చిత్తారు కృష్ణ, ఆంజనేయరావు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణకు నివాళి

వైరారూరల్/వైరా టౌన్, డిసెంబర్ 9: వైరా జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ భర్త గుజ్జు లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ తల్లాడ వెళ్లి లక్ష్మీనారాయణ చిత్రపటానికి నివాళి అర్పించి జడ్పీటీసీని పరామర్శించారు. అదేవిధంగా వైరా గ్రామానికి చెందిన లగడపాటి నాగేశ్వరరావు శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మదన్‌లాల్ నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఏదునూరి శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాసరావు, మేదరమెట్ల రాము, దొంతెబోయిన గోపి, అప్పం సురేశ్, అయినాల కనకరత్నం, బత్తుల లింగారావు, సింగరపు నరేశ్, తోటకూర వీరబాబు, కారుకొండ బోస్, వనమా విశ్వేశ్వరరావు, మాచర్ల ఆదినారాయణ, కోఆప్షన్ సభ్యుడు నల్లబోలు వెంకటరెడ్డి, దాసరి శ్రీనివాస్‌రావు, మాచర్ల నరేష్, సింగరపు నరేష్, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, మాచర్ల శంకర్, గుగులోతు శివ ఉన్నారు.

కిష్టారం ఓసీలో స్టావెల్ ప్రారంభం

స్టావెల్‌ను ప్రారంభిస్తున్న జీఎం శాలెంరాజు

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 9: మండలంలోని కిష్టారం ఓసీలో రూ.48.17 లక్షలు విలువ గల నూతన స్టావెల్‌ను కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తులను వేగవంతం చేసేందుకు ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని, దీనిద్వారా కిష్టారం ఓసీ ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో కిష్టారం ఓసీ పీవో ఎంవీ నర్సింహారావు, ఏరియా ఇంజినీర్ దుర్గాప్రసాద్, పీఈ రమణారావు, మేనేజింగ్ రామకృష్ణ, రక్షణ అధికారి గోపికిశోర్, ఇంజినీర్లు జగదీస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు దూడలు మృతి

సత్తుపల్లి, డిసెంబర్ 9: విద్యుదాఘాతంతో రెండు లేగదూడలు మృతిచెందిన ఘటన శనివారం మండలంలోని తుంబూరులో చోటు చేసుకున్నది. తుంబూరు గ్రామానికి చెందిన నున్నా శ్రీనివాసరావుకు చెందిన రెండు లేగదూడలు పొలంలో మేత మేసేందుకు వెళ్లగా సర్వీస్ వైరుకు తగిలి విద్యుతాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాయి.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ సీఈవో సతీశ్

సత్తుపల్లిరూరల్, డిసెంబర్ 9: రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని సొసైటీ సీఈవో సతీశ్ అన్నారు. శనివారం ఆయన అయ్యగారిపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ.2203, బీ గ్రేడ్ రూ.2183లకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినట్లైతే వారంరోజుల్లో రైతుల అకౌంట్లలో నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సతీశ్, విజయ్, రైతులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ - పాల్వంచ
పాల్వంచ బ్రాంచీ నందు మార్కెటింగ్ & రికవరీలలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను.
అర్హతలు: డిగ్రీ పాసై వుండవలెను. 30సం॥ రాల లోపు వుండవలెను టూవీలర్ తప్పనిసరి
అడ్రస్ ఇంటర్వ్యూ తేది: 11.12.2023 12.12.2023 13-12-2023
ఇ.నెం. 14-1-122, ఫస్ట్ ఫ్లోర్, ఎస్ బి ఐ రోడ్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
9000646252(Branch Manager) 8978380081 (Divisional Manager)

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

HOUSE FOR SALE

★ఖమ్మం సూర్యానగర్‌లో దరిపల్లి ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర నూతనముగా నిర్మించిన ఇల్లు 25 లక్షలలో అమ్మకానికి కలవు. సంప్ర : 8185821113
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.